క్లుప్తంగా

శ్మశానవాటిక నిర్మాణానికి విరాళం



విరాళం అందజేస్తున్న నందీశ్వర్, మహిపాల్

యాచారం: మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామంలో శ్మశానవాటిక నిర్మాణానికి ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు నందీశ్వర్, మహిపాల్ గురువారం రూ.50వేల వితరణ చేశారు. మరింత మంది దాతలు ముందుకు వచ్చి శ్మశానవాటిక నిర్మాణానికి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పరమేష్, శ్రీకాంత్, విష్ణు, యాదయ్య, జంగయ్య, రాములు, ప్రభాకార్, బుచ్చయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్రకృతి వనాన్ని కాపాడండి: సీపీఎం



పల్లె ప్రకృతి వనంలో చెట్లను పీకేసిన దృశ్యం

అబ్దుల్లాపూర్‌మెట్: మండల కేంద్రంలోని పల్లె ప్రకృతి వనాన్ని కబ్జా చేసేందుకు కొందరు యత్నిస్తున్నారని సీపీఎం నాయకుడు శివకుమార్ ఆరోపించారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. పల్లె ప్రకృతి వనంలో నాటిన మొక్కలను, బోర్డులను ఆక్రమణదారులు తొలగించడంతో పాటు రోడ్లు వేశారన్నారు. ఈ వనాన్ని పూర్తిగా ఆక్రమించుకుని ప్లాట్లుగా చేసి విక్రయించేందుకు యత్నిస్తున్నవారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

మేమున్నామని..
పీఎస్ స్వీపర్‌కు పోలీసుల ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న సీఐ ప్రమోద్‌కుమార్

ఆమనగల్లు: ఆమనగల్లు పోలీసు స్టేషన్‌లో నలభై ఏళ్లుగా స్వీపర్‌గా పనిచేస్తూ ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న రాములును గురువారం సీఐ ప్రమోద్‌కుమార్, ఎస్‌ఐ బల్‌రాం పరామర్శించారు. రాములుకు స్టేషన్ పోలీసుల తరఫున రూ.45 వేల ఆర్థికసాయాన్ని సీఐ అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది లక్ష్మణ్, శివకుమార్,శ్రీశైలం, ప్రతాప్, ప్రభాకర్, శ్రీశైలం, భాస్కర్, పుష్పలత తదితరులు ఉన్నారు.

వాటర్‌ట్యాంక్ అందజేత



వాటర్‌ట్యాంక్ అందిస్తున్న రామ్మోహన్

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని మసీదు పక్కన ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల దాహార్తిని తీర్చేందుకు ఆమనగల్లు లయన్స్ క్లబ్ సభ్యులు వీరబొమ్మ భిక్షపతి, రామ్మోహన్ వాటర్ ట్యాంకును అందించారు. పాఠశాల ఆవరణలో గురువారం జరిగిన కార్యక్రమంలో వీరబొమ్మ రామ్మోహన్ తన తల్లి దండ్రులు.. నారాయణ, లింగమ్మ స్మారకార్థం వాటర్‌ట్యాంక్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శివస్వాముల మహాపడిపూజ

కడ్తాల్: మండల పరిధిలోని మక్తమాదారం గ్రామంలో గురువారం శివమాలధారణ స్వాముల ఆధ్వర్యంలో మహాపడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివమాలధారణ స్వాములు ఇరుముడి ధరించి శ్రీశైలం క్షేత్రానికి బయలుదేరి వెళ్లారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, మాజీ సర్పంచ్ సాయిలు, స్వాములు.. ధన్‌రాజ్, శ్రీకాంత్, శేఖర్, శివ, వేణు, ఆంజనేయులు, మల్లేశ్, షాబుద్దీన్ ఉన్నారు.

రోడ్లపై చెత్త వేస్తే కఠిన చర్యలు

ఎల్‌బీనగర్: రోడ్లపై చెత్త వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సరూర్‌నగర్ సర్కిల్ డీసీ సుజాత అన్నారు. సర్కిల్ పరిధిలో ఏర్పాటు చేస్తున్న కూరగాయల సంతల వద్ద వ్యాపారులు కుళ్లిన కూరగాయలు, ఇతర వ్యర్థాలను రోడ్లపై వేస్తున్నారు. ఈ నేపథ్యంలో డీసీ సు జాత గురువారం సరూర్‌నగర్ స్టేడియం వద్ద కూరగాయాల వ్యాపారులతో మాట్లాడారు. రోడ్లపై కూరగాయలు వేస్తే జరిమానాలు విధిస్తామని ఆమె హెచ్చరించారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు

- ఆలయాల్లో ప్రజాప్రతినిధుల ప్రత్యేక పూజలు
- తరలివచ్చిన భక్తజనం

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం రాంనుంతల గ్రామ పరిధిలోని అయ్యసాగరంలోని త్రిపురాంతకేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం స్వామివారికి అభిషేకం, పూజలు, దేవయజ్ఞం నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు కరుణాకర్‌రెడ్డి, నర్సిరెడ్డి, వీరయ్య, పంచాక్షరి, వైద్యనాద్, యాదయ్య, ఎంపీటీసీ పంతునాయక్, మాజీ సర్పంచ్ శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు. మహాశివరాత్రి సందర్భంగా రేపు రాత్రి 12గంటలకు పార్వతీపరమేశ్వరుల కల్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

మాడ్గులలో..
మాడ్గుల మండలం కొల్కులపల్లిలోని రామలింగేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని శోభాయమానంగా అలంకరించారు. ఆలయంలో వేదపండితులు శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో రామలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ సర్పంచ్ అనురాధ, ఎంపీటీసీ సభ్యుడు కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో యజ్ఞం నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు.

వేడుకలకు ముస్తాబు..
ఆమనగల్లు పట్టణంలోని పలు దేవాలయాలు మహాశివరాత్రి వేడుకలకు ముస్తాబయ్యాయి. పట్టణంలోని పాత శివాలయం, శ్రీ భక్త మార్కండేయస్వామి దేవాలయం, మంగళపల్లిలోని రామలింగేశ్వరస్వామి దేవాలయం, రాంనుంతలలోని త్రిపురాంతకేశ్వరస్వామి ఆలయం, మాడ్గుల మండలం కొల్కులపల్లిలోని శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయం తదితర ఆలయాలను శోభాయమానంగా అలంకరించారు. శుక్రవారం ఆలయాల్లో శివపార్వతుల కల్యాణం నిర్వహించనున్నారు.

వేదాద్రి లక్ష్మనరసింహస్వామి కల్యాణం..
తలకొండపల్లి: మండల పరిధిలోని వెల్జాల్ వేదాద్రి శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో గురువారం ఆస్వామి కల్యాణం కనులపండువగా నిర్వహించారు. ముందుగా గ్రామంలోని ప్రధాన కూడళ్ల మీదుగా స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. వేద పండితులు నర్సింహయ్య, శ్రీనివాసమూర్తి శర్మ ఆధ్వర్యంలో కల్యాణం జరిపించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, సంగీత దంపతులు ఆలయాభివృద్ధికి రూ.1,00,116 అందజేశారు. కాంగ్రెస్ సీనియర్ నేత, శతాబ్ది టౌన్‌షిప్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కేశవరెడ్డి, వైస్ చైర్మన్ రవికుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, అన్నదాత శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు శ్రీనివాసమూర్తి, అంబాజీ, మాజీ సర్పంచ్ సంగీత శ్రీనివాస్‌యాదవ్, మాజీ ఉప సర్పంచ్ అజీజ్, వేద పండితులు మురళీ శర్మ, నాయకులు శ్రీశైలం, రమేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ఆమనగల్లు: అయ్యసాగరంలో నిర్వహించిన యజ్ఞంలో పాల్గొన్న భక్తులు

మల్లప్పగుట్ట దేవాలయంలో..
మండల పరిధిలోని చెన్నారం సమీపంలో వెలిసిన మల్లప్పగుట్ట దేవాలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. గురువారం ఆలయంలో గణపతి పూజ, అభిషేకం, ఏకాదశ రుద్రాభిషేకం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ పాండయ్య, నిర్వాహకులు పెంటారెడ్డి, విజేందర్ రెడ్డి, కార్యదర్శి మల్లారెడ్డి, రంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పాండురెడ్డి, శేఖర్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

ఉత్సవ ఏర్పాట్ల పరిశీలన..
కడ్తాల్: మహాశివరాత్రిని పురస్కరించుకుని కడ్తాల్‌లోని శివాలయంలో ఏర్పాట్లు పూర్తిచేసినట్లు మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి తెలిపారు. గురువారం ఆలయ కమిటీ అధ్యక్షుడు చాట్ల సర్వేశ్వర్, గౌరవ అధ్యక్షుడు డాక్టర్ రమేశ్ అయ్యగార్‌తో కలిసి ఉత్సవ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు.



తలకొండపల్లి: కల్యాణం జరిపిస్తున్న మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్, సంగీత దంపతులు

ఆలయ కమిటీ సభ్యులు మల్లేశ్ ఉన్నారు.

మైసిగండిలో...
మండల పరిధిలోని మైసిగండి గ్రామంలోని శివరామాలయాల్లో కొలువైయున్న కాశీవిశ్వనాథ స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఫౌండర్ ట్రస్టీ శిరోలి, ఆలయ ఈఓ స్నేహలత, నిర్వాహకులు భాస్కర్‌నాయక్, అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

ఆరుట్ల శివాలయంలో..
మంచాల: శివరాత్రి ఉత్సవాలకు మండల పరిధిలోని ఆరుట్ల శివాలయం ముస్తాబయ్యింది. రాచకొండ రాజుల కాలం నాటి దేవాలయం ఆరుట్ల శివాలయం. అప్పట్లో అతిపెద్ద ఏకశిల ధ్వజస్తంభం ఆలయం ముందు ఏర్పాటు చేశారు. భక్తుల కోసం ఉత్సవ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.

ఆలయాలు ముస్తాబు..
యాచారం: నేటి మహా శివరాత్రి ఉత్సవాలకు మండలంలోని పలు గ్రామాల్లో శివాలయాలు ముస్తాబయ్యాయి. నందివనపర్తిలోని స్వయంభు శివాలయం, నందీశ్వరాలయం, ఓంకారేశ్వరాలయం, గునుగల్‌లోని శివాలయం, కొత్తపల్లి గ్రామంలోని శివాలయాల్లో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శుక్రవారం ఉదయం ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. యాచారం సీఐ శంకర్‌కుమార్ బందోబస్తు పర్యవేక్షించనున్నారు. అవసరమైన చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి

యాచారం: ఉపాధి పనులను సద్వినియోగం చేసుకుని ఆర్థిక ప్రగతి సాధించాలని ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి కూలీలకు సూచించారు. మండల పరిధిలోని నల్లవెల్లిలో గురువారం ఆయన ఉపాధి పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడారు. చేసిన పనులకు వేతనాలు బ్యాంకుల్లో జమ అవుతున్నాయా.. కూలీ గిట్టుబాటు అవుతోందా.. నింబంధనల ప్రకారం రోజుకు రెండుసార్లు ఫోటోలు తీస్తున్నారా.. అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలో జాబ్ కార్డులున్న ప్రతి కూలీకి కావాల్సిన పని ఉందని.. ప్రతి కూలీ ఉపాధి పనులకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈజీఎం ఏపీఓ లింగయ్య, ఈసీ శివశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇన్‌చార్జి టౌన్ ప్లానింగ్ అధికారిగా శ్రీనివాసులు

తుర్కయంజాల్: తుర్కయంజాల్ ఇన్‌చార్జి టౌన్ ప్లానింగ్ అధికారిగా ఇ.శ్రీనివాసులును నియమిస్తూ డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ ఎస్.దేవేందర్ రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీచేశారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న శ్రీనివాసులు వారంలో మూడు రోజులు (సోమవారం నుంచి బుధవారం) తుర్కయంజాల్‌లో విధులు నిర్వహించనున్నాడు.

పశువులకు టీకాలు

ఇబ్రహీంపట్నం రూరల్: ప్రస్తుత సీజన్‌లో పశువులకు వచ్చే వ్యాధుల పట్ల జాగ్రత్తలు అవసరమని ఎల్మినేడు పశువైద్యశాల వైద్యుడు డాక్టర్ సురేష్‌బాబు తెలిపారు. గురువారం ఇబ్రహీంపట్నం మండలంలోని పోచారం, పోల్కంపల్లి, తుర్కగూడ గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. పాడిరైతులు తప్పకుండా పశువులకు ఈ టీకాలు వేయించాలని కోరారు. ముందస్తుగా టీకాలు వేస్తే పశువుల్లో వచ్చే రోగాలను అరికట్టాలని కోరారు.

ఆలయాల అభివృద్ధికి కృషి

జెడ్పీటీసీ వెంకటేశ్

తలకొండపల్లి: శిథిలమైన ఆలయాల మరమ్మతులతో పాటు నూతన ఆలయాల నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తానని ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ వెంకటేశ్ అన్నారు. ట్రస్టు నిధుల ద్వారా స్టీల్, సిమెంట్, కాంక్రీట్ తదితర మెటీరియల్‌ను అందజేసి గుడి నిర్మాణం చేపడుతానని అన్నారు. మండల పరిధిలోని కొలికిరాళ్ల తండాలో తండావాసులు.. ముత్యాలమ్మ అమ్మవారి నూతన గుడి నిర్మాణం చేపట్టారు. ఈ క్రమంలో ఇటీవల వారు జెడ్పీటీసీని కలిసి ఆలయ నిర్మాణానికి ఆర్థికసహాయం అందజేయాలని కోరారు. తండావాసుల వినతి మేరకు గురువారం ట్రస్టు సభ్యులచే స్టీల్, సిమెంట్, కాంక్రీట్ తదితర మెటీరియల్‌ను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్, దేవులానాయక్, శ్రీశైలం, విఠల్, సంపత్, శ్రీను, రాజు, శంకర్, చంద్రు తదితరులు పాల్గొన్నారు.



స్టీల్, సిమెంట్ అందజేస్తున్న ట్రస్టు సభ్యులు

మాక్ పోలింగ్

- ఓటుహక్కు వినియోగంపై ప్రభుత్వ బడుల్లో అవగాహన
- ఎన్నికలు, పోలింగ్‌లో పాల్గొన్న విద్యార్థులు

యాచారం: మండల పరిధిలోని నందివనపర్తి ఉన్నత పాఠశాలలో గురువారం మాక్ పోలింగ్ నిర్వహించారు పాఠశాల హెచ్‌ఎం కిషన్, ఉపాధ్యాయులు పద్మలత, బోజయ్య ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ నమూనా–2024 (మాక్ పోలింగ్) నిర్వహించారు. ఇందులో భాగంగా ఈనెల 4న గ్రామ పంచాయతీ ఎన్నికకు షెడ్యూల్ విడుదల చేశారు. ఈనెల 5న సర్పంచ్, వార్డు సభ్యులకు పోటీచేసే అభ్యర్థులు(విద్యార్థుల) నుంచి నామినేషన్లు స్వీకరించారు. 6న పోటీచేసే అభ్యర్థులు ప్రచారం నిర్వహించారు. 7న ఉదయం 10 గంటల నుంచి మాక్ పోలింగ్ ప్రారంభించారు. మాక్ పోలింగ్‌లో విద్యార్థులు పోటీచేసే అభ్యర్థుల లాగా మరియు పోలీస్, జర్నలిస్టులుగా, పోలింగ్ సిబ్బందిగా వివిధ పాత్రలు నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల మాదిరిగా మాక్ పోలింగ్ కూడా రసవత్తరంగా జరిగింది. ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులకు పోలింగ్ అధికారులు ధ్రువీకరణపత్రాలు అందజేశారు. అనంతరం గెలుపొందిన అభ్యర్థులు(విద్యార్థులు) విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మశ్రీ, శ్రీలత, మల్లీశ్వరి, వెంకట్‌రెడ్డి, మురళీధర్, పరమేశ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



యాచారం: బ్యాలెట్ పత్రాలు సిద్ధం చేస్తున్న విద్యార్థులు



ఓటుహక్కు వినియోగించుకుంటున్న విద్యార్థి

ఎంపీపటేల్‌గూడ ప్రభుత్వ పాఠశాలలో..
ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని ఎంపీపటేల్‌గూడ ప్రభుత్వ పాఠశాలలో గురువారం మాక్ పోలింగ్ నిర్వహించారు. విద్యార్థులకు ఎన్నికల పట్ల అవగాహన కల్పించారు. ఎన్నికల్లో పోటీచేయడం, నామినేషన్లు, ప్రచారం, ఓటుహక్కు వినియోగం తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వరలక్ష్మి, ఉపాధ్యాయులు యాదగిరిరెడ్డి, వెంకటేశ్, ఆంజనేయులు, సాలమన్, అరుంధతి, నాగలక్ష్మి, సునీత, వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం రూరల్: ఓటుహక్కుపై అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు



ఇబ్రహీంపట్నం రూరల్: ఎన్నికల్లో గెలుపొందినట్లు పత్రాలు అందుకున్న విద్యార్థులు

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని వివేకా విద్యా భారతి ఉన్నత పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విద్యాశాఖ మంత్రిగా యశశ్విని, కలెక్టర్‌గా అక్షిత, జాయింట్ కలెక్టర్‌గా ఐశ్వర్య, ఆర్‌జేడీగా శృతి, డీఈఓగా ప్రియాంక, డిప్యూటీ డీఈఓగా మీనాక్షి, ఎంఈఓగా ఆఫ్రిన్, కరెస్పాండెంట్‌గా శ్రీ చందన, ప్రిన్సిపాల్‌గా శైలజ, వైస్ ప్రిన్సిపాల్‌గా అక్షయశ్రీ వ్యవహరించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మహమూద్, కరెస్పాండెంట్ గోలి శ్రీనివాసు, డైరెక్టర్ శివలింగం, శర్మ, ఉపాధ్యాయులు మల్లేశ్, వెంకటేశ్, విజేందర్, సాయిప్రవీణ్, ఆనంద్, అజ్ర, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం



కడ్తాల్: మహిళా ఉపాధ్యాయులను సన్మానించిన యాజమాన్యం

కడ్తాల్: మహిళలు అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణిస్తున్నారని ఫార్చ్యూన్ బటర్‌ఫ్లై సీనియర్ సెకండరీ పాఠశాల ప్రిన్సిపాల్ సంజీవ్ నాంపల్లి అన్నారు. మండల కేంద్రంలోని ఫార్చ్యూన్ బటర్‌ఫ్లై పాఠశాల ప్రాంగణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని 62 మంది మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ శేషగిరిరావు, కోఫౌండర్ రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

పీఆర్టీయూ ఆధ్వర్యంలో..
ఇబ్రహీంపట్నం రూరల్: విద్యావ్యవస్థ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కాటన్‌పల్లి కేశవులు, ప్రధాన కార్యదర్శి సత్తారి రాజిరెడ్డి పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం: మహిళా ఉపాధ్యాయులను సన్మానించిన అతిథులు

సమానత్వమే ప్రగతికి మూలం

- సినీనటి వైష్ణవీ చైతన్య
- అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు

ఇబ్రహీంపట్నం రూరల్: స్త్రీ సమానత్వమే ప్రగతికి మూలమని సినీనటి కుమారీ వైష్ణవీ చైతన్య పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం శివారులోని గురునానక్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రముఖ సినీ నిర్మాత దిల్‌రాజు.. తన కుమార్తె హన్షిత, కుమారుడు హర్షిత్‌రెడ్డితో కలిసి హాజరయ్యారు. దిల్‌రాజు కుమారుడు నిర్మిస్తున్న 'లవ్‌మీ' సినిమా ప్రమోషన్‌ను కాలేజీ విద్యార్థుల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల వైస్ చైర్మన్ గగన్‌దీప్‌సింగ్ కోహ్లీ, మేనేజింగ్ డైరెక్టర్ హెచ్‌ఎస్.సైని, డైరెక్టర్ వెంకటరావు, ప్రిన్స్‌పాల్ శ్రీనాథరెడ్డి, జాయింట్ డైరెక్టర్ పార్థసారథి, ఈవెంట్ కోఆర్డినేటర్ హరీష్‌కుంద్రా, మహిళా అధ్యాపకులు హోమియోపతి ఆస్పత్రి ప్రిన్సిపాల్ డాక్టర్ రేణుక, డాక్టర్ సుధారాణి, డాక్టర్ శీతల్ కుంద్రా, డాక్టర్ సుబ్బలక్ష్మి, అనిత గోస్వామి, నాగ రాజుకుమారి తదితరులు పాల్గొన్నారు .



వేడుకల్లో పాల్గొన్న దిల్‌రాజు, వైష్ణవీ చైతన్య తదితరులు

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

ఎల్‌బీనగర్: కాలనీ వాసులకు, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు.డివిజన్ పరిధిలోని ఏపీఆర్ క్రిస్టల్ అవెన్యూ వద్ద జరుగుతున్న వరద నీటి కాలువ పనులను పలు కాలనీల వాసులతో కలిసి గురువారం ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో జక్కిడి కాలనీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, సౌభాగ్యనగర్ కాలనీ అధ్యక్షుడు నందకిషోర్, బ్యాంక్ కాలనీ అధ్యక్షుడు లక్ష్మీపతి, నాయకులు విష్ణువర్ధన్, దుర్గప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఎల్‌ఆర్‌ఎస్ హామీ ఏమైంది?

- జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ వెంకటరమణారెడ్డి
- ఆర్డీఓ కార్యాలయం ఎదుట బీఆర్‌ఎస్ నేతల నిరసన

ఇబ్రహీంపట్నం రూరల్: అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరిస్తోందని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి ఆరోపించారు. గురువారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలోని అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. ఎల్‌ఆర్‌ఎస్ పథకంలో దరఖాస్తు చేసుకున్న పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలు ఈనెల 31 లోగా గతంలో నిర్దేశించిన ఫీజులు చెల్లించాలని కాంగ్రెస్ ప్రభుత్వం హుకుం జారీ చేసిందని.. ఇది ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఉచిత ఎల్‌ఆర్‌ఎస్ హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ పథకాన్ని ఉచితంగా అమలు చేయకుంటే పోరాటన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎంపీపీ కృపేశ్, మున్సిపల్ వైస్ చైర్మన్ యాదగిరి, మండల అధ్యక్షుడు రమేష్‌గౌడ్, బుగ్గరాములు, కిషన్‌గౌడ్, జంగయ్య, నాయకులు గణేష్, జగదీష్, వేణుగోపాల్‌రావు, బహదూర్, రవీందర్, సురేష్, నర్సింహారెడ్డి, రాజు, రాజ్‌కుమార్, జానీపాషా, శంకర్, చిన్నా, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ప్రజా సమస్యల పరిష్కారానికి సహకరించండి

హస్తినాపురం: హస్తినాపురం డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించాలని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాతానాయక్ డీసీకి విజ్ఞప్తి చేశారు. గురువారం ఆమె ఎల్‌బీనగర్ డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానాను కార్యాలయంలో కలిసి డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను వివరించారు. కార్పొరేటర్ వినతికి స్పందించిన డీసీ సమస్యల పరిష్కారానికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మమత, మల్లేశ్‌గౌడ్ పాల్గొన్నారు.



డీసీని కలిసిన కార్పొరేటర్ సుజాతా నాయక్